క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నల్లగొండ : పట్టణంలో 11కేవీ విద్యుత్ లేన్ల మరమ్మతుల కారణంగా పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ ఏడీఈ వేణుగోపాలచారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని దారుషాకాలనీ, భారత్‌గ్యాస్ ఏరియా, శంసునగర్, ప్రభుత్వ ఆసుపత్రి ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు, అందుకు ఆయా కాలనీల ప్రజలు సహకరించాలని కోరారు.

23నుంచి రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని ఎన్జీ కళాశాలలో ఈనెల 23నుంచి 25వరకు రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పోటీలకు సంబంధించిన ఆహ్వానపత్రికను శుక్రవారం స్థానికంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవిష్కరించారు. రాష్ట్రంలోని 33జిల్లాల నుంచి క్రీడాకారులు క్రీడల్లో పాల్గొననున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దేస నాగేందర్ (భూషన్) తెలిపారు. 43వ రాష్ట్ర స్థాయి పోటీల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, శ్రీధర్‌గౌడ్, రజిత తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో రాష్ట్ర స్థాయికి శివశంకర్ ఎంపిక



నకిరేకల్ (శాలిగౌరారం) : శాలిగౌరారం మండలంలోని మాధారంకలాన్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న బత్తుల శివశంకర్ అథ్లెటిక్స్‌లో రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు సీఎం కప్ మండల ఇన్‌చార్జ్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ చిపుట జ్యోతి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో భాగంగా 100మీటర్ల పరుగుపందెంలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా శివశంకర్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, మండల అధికారులు, గ్రామస్తులు అభినందించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



నకిరేకల్ (శాలిగౌరారం) : బాధితులకు చెక్కులు అందజేస్తున్న చాడ కిషన్‌రెడ్డి

నకిరేకల్ (శాలిగౌరారం) : శాలిగౌరారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరుగురికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.05లక్షల చెక్కులను బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి శుక్రవారం మండలంలోని తిరుమలరాయునిగూడెంలో లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వడ్లకొండ భిక్షం, దీకొండ నరేందర్, కూరం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన యంపల్ల యాదగిరికి మంజూరైన రూ.31వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు బాధితుడికి అందజేశారు. ఆయన వెంట పార్టీ గ్రామ అధ్యక్షుడు కుంభం చెన్నారెడ్డి, చిన్నవెంకన్న, యంపల్ల వెంకన్న, యంపల్ల పరమేష్, యాదయ్య, ఉన్నారు.

రైతులకు దోమ తెరలు పంపిణీ



దోమ తెరలు అందజేస్తున్న నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్

నకిరేకల్ : మండలంలోని నెల్లిబండ గ్రామ శివారులో గల రైతు వ్యవసాయ క్షేత్రంలో నకిరేకల్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పాక్ట్ వారి సహకారంతో సుమారు 100మంది రైతులకు శుక్రవారం ఉచితంగా దోమల తెరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్ పాల్గొని పంపిణీ చేశారు. ఐఆర్‌డీ సంస్థ అధ్యక్షుడు వాడపల్లి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాక్ట్ సంస్థ డిప్యూటీ మేనేజర్ శ్రీకర్, ప్రాజెక్టు మేనేజర్ కిషోర్, మాజీ ఎంపీటీసీ యానాల శేఖర్ రెడ్డి, యానాల యాదగిరిరెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బస్సుయాత్రను జయప్రదం చేయాలి

కేతేపల్లి : ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బస్సుయాత్రను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఆదిమళ్ల సుధీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో బస్సు యాత్రకు సంబంధించిన పోస్టర్లను ఆశా కార్యకర్తలతో కలిసి ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఈ నెల 15న ప్రారంభమైన బస్సుయాత్ర 25న నల్లగొండకు చేరుకుంటుందని, యాత్రలో ఆశా కా ర్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆశాకార్యకర్తలు మంజుల, విజయరాణి, ఇందిర, నాగలక్ష్మి ఉన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలు అవమానకరం



నల్లగొండ టౌన్: నిరసన తెలుపుతున్న ధర్మ సమాజ్ పార్టీ నాయకులు

నల్లగొండ టౌన్ : అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలు అవమానకరమని, అతడిని వెంటనే బర్తరఫ్ చేయాలని, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద అమిత్‌షా దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బండ శ్రీశైలం, పాలడుగు ప్రభావతి, హషం, గంజి మురళి తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా చిత్రపటంతో నిరసన

అంబేద్కర్‌పై తప్పుడు వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చిత్రపటాన్ని జిల్లా ధర్మ సమాజ్ పార్టీ నాయకులు చెప్పుదెబ్బలతో కొట్టి, నల్లబ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన తెలిపారు. అంబేద్కర్‌పై తప్పుడు దూషణలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కితీసుకొని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి తలారి రాంబాబు, జిల్లా అధ్యక్షుడు పొట్టిపాక శ్రీనివాస్, వెంకన్న, శంకర్, వినోద్, గిరి, ఎల్లయ్య, జగన్, శంకర్ పాల్గొన్నారు.

చిట్యాల : పార్లమెంట్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్‌ను అవమానపరిచేలా కేంద్ర హోంమంత్రి అమిత్‌షా అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని, అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ప్రతిఒక్కరూ ఖండించాలని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పొకల దేవదాసు అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అంబేద్కర్‌ను అవమానించేలా మాట్లాడిన అమిత్‌షాను మంత్రివర్గం నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. వారి వెంట పార్టీ జిల్లా నాయకులు పోకల అశోక్, బెల్లి సత్తయ్య, రెముడాల లింగస్వామి, దామనూరి సైదులు, శ్రీకాంత్, స్వామి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



నల్లగొండ టౌన్: అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

కనగల్ : పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 111మందికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం ఎన్జీ కళాశాల ప్రాంగణంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.పద్మ, మాజీ జెడ్పీటీసీలు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, మందడి రామచంద్రారెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఏఆర్‌ఐ యాదగిరి, మాజీ సర్పంచులు బోగరి రాంబాబు, గోలి జగాల్‌రెడ్డి, నర్సింగ్ సునీతకృష్ణయ్యగౌడ్, మెరుగు శివయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న నెల్లికంటి సత్యం

మర్రిగూడ : సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా నల్లగొండలో ఈనెల 30న నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్‌లో బీఆర్ అంబేద్కర్‌ను కేంద్ర మంత్రి అమిత్‌షా అవహేళనగా మాట్లాడడం సరైందికాదన్నారు. కేంద్రంలోని బీజేపీకి అంబేద్కర్ పట్ల, దళితుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందన్నారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి, కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను జైలుకు పంపేందుకు కుట్ర



సమావేశంలో మాట్లాడుతున్న రావుల శ్రీధర్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : ఫార్ములా ఈ రేస్‌లో ఎక్కడా రూపాయి అవినీతి జరగలేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నించిన బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై అక్రమ కేసు బనాయించి జైలుకు పంపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నిందని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు రావుల శ్రీధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిలదీస్తున్నందునే అక్రమంగా కేసులు బనాయించారని అన్నారు. అంతర్జాతీయ సంస్థతో ఒప్పందం మేరకు ప్రభుత్వం రూ.55 కోట్లు బ్యాంకు ద్వారా చెల్లించినట్లు, ఎక్కడా కూడా అవినీతి జరగలేదన్నారు. అవినీతి జరిగి ఉంటే శాసనసభలో చర్చించాలని బీఆర్‌ఎస్ సభ్యులు డిమాండ్ చేసినా అధికార కాంగ్రెస్ సభ్యులు పారిపోయారని అన్నారు. పసలేని కేసు పెట్టి జైలుకు పంపడమే కాంగ్రెస్ ఉద్దేశమన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, పార్టీ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, మాలె శరణ్యారెడ్డి, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, నిరంజన్‌వలి, రావుల శ్రీనివాస్ రెడ్డి, బోనగిరి దేవేందర్, మారగోని గణేష్, కొండూరు సత్యనారాయణ, జమాల్‌ఖాద్రీ, పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డికి ఘన నివాళులు



చిట్యాలలో ప్రతీక్‌రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

చిట్యాల : పట్టణంలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కుమారుడు ప్రతీక్‌రెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంకట్‌రెడ్డి పాల్గొని ప్రతీక్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ పందిరి శ్రీనువాసులు, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, మాజీ జెడ్పీటీసీ శేపూరి యాదయ్య, నాయకులు వనమా వెంకటేశ్వర్లు, పందిరి రమేష్, బెల్లి సత్తయ్య, బట్టు అయిలేష్, కట్టంగూరి మల్లేష్, మేడిశెట్టి ఉమాశంకర్, పోకల అశోక్, జిట్ట చంద్రకాంత్, సైదులు, శ్రీకాంత్, పెద్దులు పాల్గొన్నారు.

కనగల్ : మండల కేంద్రంలో శుక్రవారం కోమటిరెడ్డి ప్రతీక్‌రెడ్డి వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రతీక్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కస్తూరిబా గాంధీ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మందడి రామచంద్రారెడ్డి, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, వెంకటేశం, భిక్షంయాదవ్, నర్సింగ్ కృష్ణయ్య, రాజారెడ్డి, గోలి జగాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, నరసింహ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆశ్రమంలో దుప్పట్ల పంపిణీ

నల్లగొండ టూటౌన్ : కోమటిరెడ్డి ప్రతీక్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని రామగిరిలో గల మదర్ థెరిస్సా ఆశ్రమంలో వృద్ధులకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. అదే విధంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్‌రెడ్డి, వైఎంసీఏ రాష్ట్ర కన్వీనర్ పసల శౌరయ్య, చైర్మన్ టీఎస్. విలియమ్స్, రమయ్య, హెలెన్ మేరీ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులు

నల్లగొండ : పట్టణంలోని కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మె 11వ రోజుకు చేరింది. ఈ సమ్మెలో భాగంగా ఉద్యోగులు శుక్రవారం బోనాలతో ర్యాలీ నిర్వహించి పోతరాజుల ఆట ఆడి నిరసన తెలిపారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డికి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల్లోనే మాకు న్యాయం చేయాలని, సమస్య పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు మొలుగూరి కృష్ణ, బొమ్మగాని రాజు, క్రాంతికుమార్, కంచర్ల మహేందర్, ఎమ్.నీలాంబరి, కొండ చంద్రశేఖర్, గుమ్మల మంజులారెడ్డి, పుష్పలత, సాయిల్, వెంకట్, వెంకటేశ్వర్లు, నాగయ్య, నాగరాజు, రవి, లలిత, కొండయ్య, మల్లేపల్లి ఎంఈఓ ఆర్.నాగేశ్వర్‌రావు, చందంపేట ఎంఈఓ కె.చందర్, మాజీ ఎంఈఓ ఈ.సంగ్యానాయక్, జూనియర్ లెక్చరర్ ఎస్.చందర్, బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మామిడి సైదులు, బొడ్డు కిరణ్, కత్తుల కాన్షీరాం, ప్రధాన కార్యదర్శి కోడి భీమ్‌ప్రసాద్, జిల్లా నాయకులు యాదగిరి, మర్రి శోభ పాల్గొన్నారు. సమ్మెకు ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, శ్రీరాములు, ప్రసాద్, పాపిరెడ్డి, బి.యాదయ్య, శ్రీరామ్‌నాయక్, రాజశేఖర్‌లు మద్దతు తెలిపారు.



నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో ఎన్‌పీఎల్ ఫైనల్ క్రికెట్ మ్యాచ్‌ను చూస్తున్న మంత్రి వెంకట్‌రెడ్డి



ద్వితీయ బహుమతి రూ.1,00,116 చెక్కు, ట్రోఫీని అందజేస్తున్న మంత్రి



ఎన్‌పీఎల్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్‌ను తిలకిస్తున్న అభిమానులు

రైతు భరోసా, రుణమాఫీ చేయాలని వినతి



నకిరేకల్ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



మునుగోడు : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



చండూర్ (గట్టుప్పల్) : గట్టుప్పల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నకిరేకల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పూర్తిస్థాయిలో రూ.2లక్షల రుణమాఫీని అమలు చేయాలని, అదే విధంగా రైతు భరోసా ఇవ్వాలని కోరుతూ శుక్రవారం రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ జమురుద్దీన్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం సంఘం మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ కందాల ప్రమీల మాట్లాడారు. అర్హులైన రైతులకు ఇంకా రూ.2లక్షలలోపు రుణమాఫీ కాలేదన్నారు. ప్రభుత్వం రుణమాఫీ నిధులను బ్యాంకులకు విడుదల చేయలేదన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య, సీపీఎం పట్టణ కార్యదర్శి వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు యానాల కృష్ణారెడ్డి, బిచేనపల్లి ప్రకాష్‌రావు, వంటెపాక కృష్ణ, గింజల లక్ష్మి, జమదగ్ని, తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు : రైతులకు రైతు భరోసాను వెంటనే అందించాలని రైతు సంఘం రాష్ట్ర నాయకుడు బండా శ్రీశైలం కోరారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని కోరుతూ శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ ఎం.నరేందర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకుడు సాగర్ల మల్లేష్, మండల నాయకులు వేముల లింగస్వామి, యాసరాని శ్రీను, కొంక రాజయ్య, ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : పెండింగ్‌లో ఉన్న రైతు భరోసాతో పాటు అర్హులైన రైతులందరికీ పూర్తిస్థాయిలో రూ.2లక్షల రుణమాఫీ వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ హర్షియాబేగంకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కొట్టం యాదయ్య, నీలకంఠం రాములు, దామెర లక్ష్మి, సల్వోజు రామలింగాచారి, చింతపల్లి యాదయ్య, మాడుగుల అంజయ్య తదితరులు ఉన్నారు.

నకిరేకల్ (శాలిగౌరారం) : కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలలో భాగంగా రైతుభరోసా, రెండు లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలని కోరుతూ తెలంగాణ మహిళా రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ కందాళ ప్రమీల ఆధ్వర్యంలో తహసీల్దార్ యాదగిరికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు చలకాని మల్లయ్య, మండల అధ్యక్షుడు సైదుల శ్రీను, నాయకులు కల్లూరి లింగయ్య, బట్ట రామచంద్రు, సిరుపంగి అంజి, కారింగుల వెంకన్న, మల్లయ్య, నర్సింహ, లింగయ్య పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

చిట్యాల : రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఐతరాజు నర్సింహ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం రైతుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ విజయకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య, మాజీ జెడ్పీటీసీ పామనగుళ్ల అచ్చాలు, నాయకులు నకిరేకంటి రాములు, లడే రాములు, నాతి వెంకట్రామయ్య, శంభయ్య, కృష్ణయ్య, శ్రీను ఉన్నారు.

కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

చండూరు (గట్టుప్పల్) : కాంగ్రెస్ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కర్నాటి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ, రైతు భరోసా నిధులను విడుదల చేయాలని, ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరుతూ శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, అచ్చిని శ్రీనివాస్, వల్లూరు శ్రీశైలం, పరసగోని యాదయ్య, కక్కునూరి నగేష్, పెదగాని నరసింహారావు, నరసింహ, కట్ట లింగస్వామి రాములు, నరసింహ, బుచ్చిరెడ్డి, యాదయ్య పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత



నల్లగొండ టూటౌన్ : విద్యార్థులతో యోగాసనాలు వేయిస్తున్న యోగా మాస్టర్ ప్రవీణ్

నల్లగొండ టూటౌన్ : ప్రతి రోజు ధ్యానం చేయడంతో ఒత్తిడిని అధిగమించి మానసిక ప్రశాంతత చేకూరుతుందని యోగా మాస్టర్ సింగం ప్రవీణ్ అన్నారు. డిసెంబర్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని జ్యోతిరావ్ పూలే రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులకు ధ్యానం చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. నిత్యం ధ్యానం చేయడాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని, ధ్యానం చేయడంతో ఆరోగ్యంగా ఉండవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంధ్య, ఉమా, సంధ్యారాణి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఏకాగ్రత పెరుగుతుంది

చిట్యాల : విద్యార్థులు నిత్యం యోగా చేస్తే ఏకాగ్రత పెరిగి జ్ఞాపకశక్తి మెరుగవుతుందని యోగా శిక్షకుడు కంది భజరంగ్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఆయుష్ డిపార్ట్‌మెంట్ హోమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శిక్షణలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఆయన యోగా శిక్షకురాలు వైష్ణవితో కలిసి పలు రకాల యోగాసనాలు వేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం అంబటి సత్తయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీజీవీబీ.. తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మార్పు



మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ రవికాంత్

నార్కట్‌పల్లి : ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు జనవరి 01 నుంచి తెలంగాణ గ్రామీణ బ్యాంకుగా మారనున్నట్లు నార్కట్‌పల్లి శాఖ మేనేజర్ యు.రవికాంత్, అమ్మనబోల్ బ్రాంచ్ మేనేజర్ కుమారస్వామి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం గ్రామీణ బ్యాంకులను అనుసంధానం చేస్తూ ప్రతి రాష్ట్రానికి ఒకే రాష్ట్రం ఒకే గ్రామీణ బ్యాంకు ఉండేలా చర్యలు తీసుకుందన్నారు. ఈ మార్పులో భాగంగా తెలంగాణలో 493 బ్రాంచ్‌లు, 9రీజినల్ కార్యాలయాలు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం కానున్నట్లు తెలిపారు. ఈ మార్పు సందర్భంగా ఈనెల 28నుంచి 31వరకు బ్యాంకు సేవలు నిలిపివేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఫీల్డ్ ఆఫీసర్ దిలీప్‌కుమార్, అకౌటెంట్ షౌకత్, క్యాషియర్ నాగేశ్వరరావు, జ్యోత్స్న తదితరులు ఉన్నారు.

ఒలింపియాడ్‌లో విద్యార్థుల ప్రతిభ

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని ఓక్‌ట్రీ పాఠశాల విద్యార్థులు రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ సెకండ్ లెవల్‌లో ప్రతిభ చాటారు. శుక్రవారం ప్రకటించిన ఫలితాల్లో పాఠశాలకు చెందిన పి.దక్షిత్, ఎస్.ప్రణతిరెడ్డి, జి.ఆదిత్యవర్ధన్‌ర్యాంకులు సాధించారని తెలి పారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ గింజల నరేందర్ రెడ్డి, డైరెక్టర్ గడ్డం నరేందర్‌రెడ్డి అభినందించారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడ గ్రామంలో గల శ్రీనీలకంఠ రామస్వామి ఆలయంలో నూతన రథం నిర్మాణం, దేవస్థానం ప్రాంగణంలో సీసీరోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం దేవస్థానం చైర్మన్ రాపోలు యాదగిరి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చిట్యాల రంగారెడ్డి, ముడిగా నరసింహాయాదవ్, మోర నరసింహ, మాజీ సర్పంచ్ చిట్యాల సబితాయాదగిరిరెడ్డి, పూజారి మారపల్లి వెంకటచార్యులు, గ్రామస్తులు ఇరుగుదిండ్ల సత్తయ్య, జిల్లగోని నరసింహ, ఆకుల యాదయ్య, మహేందర్, చంద్రయ్య, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

సభలను జయప్రదం చేయాలి

కనగల్ : సంగారెడ్డిలో జనవరి 25నుంచి 28వరకు జరిగే సీపీఎం 4వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలుకు నోచుకోవడం లేదన్నారు. సమావేశంలో మండల కార్యదర్శి కానుగు లింగస్వామి, మండల కమిటీ సభ్యులు ఎండీ అక్రమ్ సుల్తానా, బోగారి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మధ్య వాగ్వాదం

మునుగోడు: మునుగోడు తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ యాదయ్య శుక్రవారం తన వద్ద ఉన్న ప్రజల అర్జీలను తీసుకోవాలని ఆర్‌ఐ నాగరాజుకు చెప్పాడు. ఆర్‌ఐ మొత్తం వద్దని ఒక్కటి మాత్రమే ఇవ్వమనడంతో ఇరువురి మధ్య మాటామాట పెరిగింది. దీంతో ఆవేశానికి లోనైన ఆర్‌ఐ నాగరాజు జూనియర్ అసిటెంట్ యాదయ్యపై చేయిచేసుకున్నాడు. ఈ విషయాన్ని యాదయ్య తహసీల్దార్ నరేందర్‌తో పాటు ఆర్‌డీఓ శ్రీదేవి దృష్టికి తీసుకెళ్లాడు. తోటి ఉద్యోగిపై చేయి చేసుకోవడంపై ఆర్‌ఐపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. తనపై జరిగిన దాడిపై శనివారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని జూనియర్ అసిస్టెంట్ యాదయ్య తెలిపాడు.

రేషన్ బియ్యం పట్టివేత

తిప్పర్తి: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని శుక్రవారం తిప్పర్తి మండల కేంద్రంలో పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం జగ్గయ్యపేటకు చెందిన గుంజ వాసు మినీ గూడ్స్ వాహనంలో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం లోడ్‌తో హైదరాబాద్‌కు వెళ్తుండగా.. ఈ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈమేరకు రవాణాదారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష

నల్లగొండ టౌన్ : పేదలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాంబాబు, జిల్లా అధ్యక్షుడు శ్రీను పాల్గొని మాట్లాడారు. ఈ దీక్షకు అన్ని కుల సంఘాల నాయకులు మద్దతు తెలుపాలన్నారు.

గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియాలు చెల్లించాలి

చిట్యాల : గీత కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాలు, పింఛన్లను వెంటనే చెల్లించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పామనగుళ్ల అచ్చాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గీత కార్మికులను సేఫ్టీ మోకులను పంపిణీ చేయాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు మామిడి హనుమంతు, గుణగంటి కృష్ణ, గుణగంటి భిక్షం, నకిరేకంటి రాములు, నాతి వెంకట్రామయ్య, గుండాల యాదయ్య, ఊడుగు సత్తయ్య, దేవయ్య, నాగయ్య, శ్రీను, సత్తయ్య పాల్గొన్నారు.